PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవనప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి : 77 సంచిక :30 28.7.2006 శుక్రవారం 12పేజీలు విడిపత్రి: రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్‌టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ☆ ☆ ☆ హోటల్

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

# ఆ ముగ్గురిపైనే గురి!

మావోయిస్టు రాష్ట్రకార్యదర్శి మాధవ్ మరణం రాష్ట్రంలో నక్సలైట్ల వుద్యమానికి చావుదెబ్బ అనడంలో సందేహం లేదు. ఎంతో సురక్షితం అనుకున్న నల్లమల అడవులు నక్సలైట్ల పాలిట మృత్యుబిలాలై పోయాయి. కలుగులో నుంచి ఎలుకను వెతికి లాగినంత సులభంగా నక్సల్ నేతల ఆచూకి రాబట్టి, హతం చేస్తున్నారు పోలీసులు. ఇటీవలి కాలంలో నక్సల్స్‌పై పోలీసు పైచెయ్యి సాధించడం ఇదే ప్రథమం. అయితే ఆ సంతోషం క్రింది స్థాయి అధికారులలో తప్ప, ఉన్నత వర్గాలలో కన్పించక పోవడం విశేషం. మాధవ్‌ను మట్టుబెట్టడం వల్ల రాష్ట్రంలో నక్సల్స్ సమస్య పెరుగుతుందే తప్ప, తరిగే సూచన లేదని ఇంటెలిజెన్స్ వర్గాలు నిర్ధారించడమే అందుకు కారణం.

**శాఖమూరి అప్పారావు, పటేల్ సుధాకర్‌రెడ్డి, ఆశన్నలను అంతమొందించడమే పోలీసు లక్ష్యం.**

మావోయిస్టు వుద్యమాన్ని ముందుకు నడిపించే ముగ్గురు కీలక నేతలను గుర్తించింది పోలీసు శాఖ. శాఖమూరి అప్పారావు, పటేల్ సుధాకరరెడ్డి, ఆశన్నగా పిలవబడే తక్కిరాల శ్రీనివాసరావులను మట్టుబెట్టనంత వరకు, మావోయిస్టు వుద్యమం అదుపులోకి వచ్చినట్లు లెక్క కాదని వున్నతాధికారులు భావిస్తున్నారు. పేరుకు కేంద్ర స్థాయిలో గణపతి, రాష్ట్ర స్థాయిలో ఆర్కే, మాధవ్ వంటి వారు పెద్ద లైనప్పటికీ; నక్సలైట్లను హింసోన్మాదులుగా మార్చి, ముందుకు నడిపిస్తున్నది ఈ ముగ్గురే అన్నది వున్నతాధికారుల భావన. అయితే ఈ ముగ్గురు ఎక్కడ వున్నారో, ఏమి చేస్తున్నారో ఎవరికీ తెలియదు. వారు రాష్ట్రంలో వున్నారా లేక చత్తీస్‌ఘడ్, ఒరిస్సా అడవులలో తలదాచుకుని వున్నారా అన్నది

తరువాయి 6వ పేజీలో

## కూడికలు తీసివేతలు

రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చేరే వారి కంటే, వుద్యోగాలు ఊడగొట్టుకునే వారెవరనే దానిపైనే అంచనాలు అధికంగా విన్పిస్తున్నాయి. ఇప్పుడున్న వారిలో నలుగురైదుగురికి వుద్వాసన తప్పదని చెప్తున్నారు. అందులో మొదటి పేరు కృష్ణా జిల్లాకు చెందిన పిన్నమనేని వెంకటేశ్వరరావుది. పేరున్న రాజకీయ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ, మంత్రిగా ఆయన స్థిరపడలేక పోతున్నారన్నది ముఖ్యమంత్రి అభిప్రాయమట. వోక్స్‌వ్యాగన్ కుంభకోణంలో పేరు ఖరాబు చేసుకొన్న బొత్స సత్యనారాయణ కూడా తీసివేత జాబితాలో వున్నారని ఒక వార్త. అయితే మొన్నటి స్థానిక ఎన్నికలలో ఆయన తమ జిల్లా పరిషత్‌ను గెలిపించి, తన సతీమణినే మరొకసారి ఛేర్మన్ చేయగలిగారు. తొలగింపుకు బ్రేక్ వేయడానికి

తరువాయి 6వ పేజీలో

## అడ్డదారి ఎట్లా తెలిసింది?

మాధవ్ ఎన్‌కౌంటర్ మరణం తర్వాత స్థల సందర్శనకు వచ్చిన విలేకరులను 25 కిలోమీటర్ల దూరం నడిపించారు పోలీసులు. ఒకటిన్నర రోజు పాటు ఆ అడవులలో, చెట్లు, పుట్టలు వాగులు, వంకలు దాటుకుంటూ; గుప్పెట్లో ప్రాణాలు పెట్టుకుని నడిచారు విలేకరులు. అయితే పౌరహక్కుల నేతలు మాత్రం అడ్డదారిలో అర పూటలో విలేకరులకంటే ఎంతో ముందుగా మృతదేహాల వద్దకు చేరుకున్నారు. వారికి ఆ అడ్డదారులు ఎట్లా తెలిశాయి అన్నది ప్రశ్న. ఎక్కడో హైదరాబాద్‌లో నివసించే పౌరహక్కుల నేతలు అంత సులభంగా సంఘటనా స్థలం చేరుకున్నారన్నది ప్రశ్న. తాము జరిపిన ఎన్‌కౌంటర్ బూటకం కాదు అన్పించడానికి విలేకరులను ఇంత ఆయాస పెట్టారనే అభిప్రాయం కల్గుతున్నది.

మిత్రమా! నీకు నా అభినందనలు











నా ఆప్తమిత్రులు, అత్యంత సన్నిహితులు, వ్యాపార భాగస్వామి, సహృదయుడు శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి B.E., గారు

నెల్లూరు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా నా హార్దిక శుభాభినందనలు.

వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిష్టించాలని మనసారా కోరుకుంటూ...

మారు సుధాకరరెడ్డి

M.S.R. కన్‌స్ట్రక్షన్స్ - హైదరాబాదు.

పంటపాళెం, ముత్తుకూరు మండలం

## జిల్లా వార్తలు

# దొంగలకు బో'గోలు'

బోగోలులో వరుస దొంగతనాలు వ్యాపారస్తులను హడలెత్తిస్తున్నాయి. బోగోలులోని యానాదిరెడ్డి ఫ్యాన్సీ షాపుతో పాటు, ఇబ్రహీం పేటలోని మరో ఫ్యాన్సీ షాపులోనూ ఒకేరోజు దొంగతనం జరిగింది. దీంతో బోగోలు, ఇబ్రహీం పేటల్లోని షాపు యజమానుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. పోలీసులు నైటు బీటు తిరగడం పూర్తిగా తగ్గించడంతో బోగోలులో దొంగలు

### వరుస దొంగతనాలు

రెచ్చిపోతున్నారు. దొంగల పట్ల కప్పరాళ్లతివ్వ పోలీసులు ప్రత్యేక అభిమానాన్ని ప్రదర్శించడం వెనుక కారణాలు అర్థంగాక ప్రజలు లబోదిబోమంటున్నారు.

### జిల్లాలో రెడ్ అలర్ట్

ప్రకాశం జిల్లాలోని నల్లమల అడవుల్లో జరిగిన పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి మాధవ్‌తో సహా మరో ఏడు మంది మరణించడంతో జిల్లాలో పోలీసు రెడ్ అలర్ట్ ప్రకటించింది. మావోయిస్టులు ప్రతీకారేచ్ఛతో దాడులు జరిపే అవకాశముండడంతో జిల్లా పోలీసులు అప్రమత్తంగా వుండాలని డిజిపి కార్యాలయం నుంచి ఎస్పీకి ఆదేశాలొచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసు జిల్లాలోని 10 మంది ఎమ్మెల్యేలను నియోజకవర్గ కేంద్రాలు దాటి బయటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. మావోయిస్టుల ప్రభావం వుండే ప్రాంతాలుగా చెప్పబడే మర్రిపాడు, రాపూరు, ఉదయగిరి, సీతారామపురం స్టేషన్లకు నెల్లూరు నుంచి అదనపు పోలీసు బలగాలను పంపించారు. ఆర్టీసి బస్సులను రాత్రి వేళల్లో గ్రామాల్లో హాల్ట్ వుంచకుండా డిపోలకు తరలించమన్నారు. ఉదయగిరి, ఆత్మకూరు ఆర్టీసి డిపోల నుంచి హైదరాబాద్ వెళ్లే కొన్ని బస్సు సర్వీసులను రద్దు చేశారు. రైల్వేటాకులు, కల్వర్టుల వద్ద ప్రత్యేక నిఘా వుంచి, హైవే పోలీసులను అప్రమత్తంగా వుండమన్నారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీ

తొరవ 7వ పేజీలో




నెల్లూరు గోల్డన్ జూబ్లీ హాల్‌లో టి.బి.వ్యాధి నియంత్రణ ఫోల్డర్‌ను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ రవిచంద్ర. ప్రక్కన టిబి కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌కుమార్, జోషిబాబు తదితరులున్నారు.

# ఓట్ల కోసం దొంగ నోట్లు

బోగోలు మండలం కోవూరుపల్లి పంచాయతీ ఎన్నిక ప్రతిష్టాకరంగా మారింది. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు ఓటర్లను తమవైపు తిప్పుకోను రకరకాల జిమ్మిక్కులు చేస్తున్నారు. ఏ విధంగానైనా గెలవాలన్న దృక్పథంతో ఓటర్లకు డబ్బు ఎరగా చూపుతున్నారు. ఓటును వెయ్యి రూపాయల నుంచి 1500 రూపాయల వరకు ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. 29తేది పోలింగ్

### నేతల తెలివి

జరుగుతుండడంతో ఓటర్లకు డబ్బు ముందుగానే పంపిణీ చేశారు. ఈ నోట్లలో 500 రూపాయల నోట్లు నకిలీవని తెలిసింది. బోగోలు, విశ్వనాథరావు పేటల్లోనూ పోటీలో వున్న వ్యక్తులు నకిలీ నోట్లు, మద్యం పంపిణీ చేశారు.

### విమర్శల పాలైన మేకపాటి

ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి స్వగ్రామం బ్రాహ్మణపల్లి సర్పంచ్‌గా ఆయన సోదరి బిజివేముల సరోజనమ్మను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పలు విమర్శలకు దారి తీసింది. మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి ఈ విషయమై పెద్ద రాద్ధాంతం చేశారు. చంద్రశేఖర్‌రెడ్డి నియోజక వర్గంలో పదవులన్నీ బంధువులకే కట్టబెడుతున్నారని ఆరోపించారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో రెండువేల మంది ఓటర్లుంటే సర్పంచ్‌ను చేయను ఆయన సోదరి మినహా మరొకరు లేరా అని కంభం ప్రశ్నించారు. చంద్రశేఖర్‌రెడ్డి తన మేనల్లుడు రవీంద్రారెడ్డిని పిసిసి సభ్యునిగా, బూదవాడ సొసైటీ అధ్యక్షునిగా చేశారు. ఆయన బావ బిజివేముల సుబ్బారెడ్డిని సాగునీటి సంఘం అధ్యక్షుని చేశారు. ఈ కుటుంబానికి చెందిన సరోజనమ్మను సర్పంచ్‌ను చేసి కుటుంబ పాలనకు తెరతీశారు. అయితే బ్రాహ్మణపల్లికే చెందిన దళిత నాయకుడు పెనగలూరి వెంకటేశ్వర్లును సర్పంచ్, ఎమ్పీటీసి, ప్రస్తుతం మర్రిపాడు మండలాధ్యక్షునిగా తాను ఎంపిక చేసిన విషయం మరవకూడదన్నది మేకపాటి వాదన. కాని ఆయన వాదనను ప్రజలు విశ్వసించడం లేదు.

# పంచాయతీల్లో రాజకీయం గరం గరం

ఉదయగిరి నియోజక వర్గాలలో పంచాయతీ ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా అనూహిత సమీకరణాలతో రూపాంతరం చెందుతూ పగ - ప్రతీకారాలకు వేదికగా మారుతున్నాయి. 103 పంచాయతీలున్న ఈ నియోజక వర్గంలో ఉదయగిరి, వింజమూరు మేజర్ పంచాయతీలున్నాయి. ఉదయగిరిలో కాంగ్రెస్ మద్దతురాలిగా స్థానికురాలైన గాజుల నయీమ్ అక్తర్ పోటీలో వున్నారు. కాంగ్రెస్‌లో వున్న సయ్యద్ సమి బంధువు అఫ్రోజ్‌కు అనూహ్యంగా మాజీ ఎమ్మెల్యేలు మాదాల జానకిరాం, కంభం విజయ రామిరెడ్డి మద్దతు పలుకుతున్నారు. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గాజుల నయీమ్ అక్తర్ వైపే ప్రచారం చేస్తున్నారు. వింజమూరులో గణపం బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తుండగా గణపం బాలగురవారెడ్డి తెలుగుదేశం మద్దతుదారునిగా బరిలో వున్నారు. బాలకృష్ణారెడ్డి మాజీ సమితి అధ్యక్షుడు. మొన్నటి ఎన్నికల్లో జడ్పీటీసిగా ఓటమి చవి చూసినా మళ్లీ సర్పంచ్ బరిలో వున్నారు. మర్రిపాడు మండలంలోని 24 పంచాయతీల్లో 10 పంచాయతీలు ఏకగ్రీవమ య్యాయి. పడమటి నాయుడుపల్లె సర్పంచ్ పదవి కోసం రామిరెడ్డి రాధాకృష్ణారెడ్డి, మన్నె దశరథరామిరెడ్డి పోటా పోటీగా ప్రచారం చేస్తున్నారు. ఉదయగిరి మండలంలో 4, సీతారామపురంలో 5, వింజమూరులో 3, వరికుంటపాడులో 11, దుత్తలూరులో 6 పంచాయతీలు ఏకగ్రీవ మయ్యాయి. మిగిలిన పంచాయతీల్లో డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేస్తుండడంతో రాత్రి సమయాల్లో పలు చోట్ల ఘర్షణలు, ఉద్రిక్తత పరిస్థితులు నెల కొని వున్నాయి.

### అందరినీ ఆకర్షిస్తున్న అల్లూరు

రాష్ట్రంలోని అన్నిగ్రామాలలో ఆగష్టు 6తేది పంచాయతీ ఎన్నికలు పూర్తవుతుంటే అల్లూరులో మాత్రం ఆగష్టు 10తేది ఎన్నిక నిర్వహిస్తున్నారు. జిల్లాలో నామినేషన్ల ప్రక్రియ ఆరంభమైన 15తేది అల్లూరులోనూ ఆరంభమైంది. 23తేది నామినేషన్ల ఉపసంహరించుకోను తుదిగడువు. మధ్యాహ్నం మూడు గంటల లోపల ఈ కార్యక్రమం పూర్తి కావాలి. ఏకగ్రీవంగా ఎన్నిక పూర్తి చేస్తామని నాయకులు ఎన్నికల అధికారి, కావలి పశుసంవర్ధక శాఖ ఎడి సురేంద్రరెడ్డిని కోరడంతో నిబంధనలు అతిక్రమించి రాత్రి 9.30 గంటల వరకు పంచాయతీ కార్యాలయంలోనే కూర్చొని

తొరవ 8వ పేజీలో



## శ్రద్ధాంజలి

మా ఇంటి జ్యోతి, నిరంతరం మా హృదయాంతరాలలో వెలిగే ధృవతార
మా అభివృద్ధికి కారకులు, అనురాగంతో మమ్మల్ని
తన గుండెలలో దాచుకున్న ప్రేమమయుడు
మా తండ్రి **కీ॥శే॥ మాగుంట రాఘవరెడ్డి** గారు.
ఆ మహనీయుని **29వ వర్ధంతి** సందర్భంగా
తేది : **1-8-2006** మంగళవారం నెల్లూరు రంగనాయకులపేటలోని
శ్రీ రాఘవ కళ్యాణ మండపం నందు పేదలకు **అన్నదానం** జరుపబడును.
వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలి.

**మాగుంట సుధాకర్‌రెడ్డి**
**మాగుంట శ్రీనివాసులురెడ్డి, M.P.,**

**మనుమడు :**
**మాగుంట విజయారెడ్డి**

## మంత్రిత్వ సోపానం

2వ పేజీ తరువాయి

కొందరికైనా స్థానం ఇవ్వక తప్పదు. మొత్తం మంత్రివర్గంలో రెడ్లకు ఇవ్వగలిగిన స్థానాలు ఏడెనిమిదికి మించవు. అదే ఇరవై శాతం మించే సంఖ్య. ఇప్పటికే ఐదుగురు రెడ్లున్నారు. అంటే ముగ్గురు, మహా అయితే నలుగురికి మాత్రమే అవకాశం. ఆ నలుగురిలో తాను ఒకడిగా వుండాలంటే, ఆనం రామనారాయణరెడ్డి ఎంత అదృష్టవంతుడై వుండాలి చెప్పండి? ఆయనంత అదృష్ట జాతకుడే అయితే, మొదటి రోజే వచ్చి ఒళ్లో వాలి వుండేది పదవీ కాంత.

మరొక ప్రక్క జిల్లా ఎమ్మెల్యేలలో ఆయన పేరు ప్రతిపాదించే వారు ఎవరూ లేరు. గదిలోకి ఒంటరిగా పిలిచి, మనసులో మాట చెప్పమని అడిగితే, సోదరుడు వివేకానందరెడ్డి కూడా సరే అంటాడనే నమ్మకం లేదు. వారిద్దరి భాతృ ప్రేమ బాహ్య ప్రపంచ ప్రదర్శనకు మాత్రమే పరిమితం. లోలోపల అసూయ ఒక్కదానికే స్థానం.

కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డికి కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి సిఫార్సు చీటీ లభించే అవకాశం వుంది. ఢిల్లీలో తన మాట వినేవారెవరైనా కన్పిస్తే, వారి ద్వారా విష్ణుకు అవకాశం ఇప్పించకుండా వదలి పెట్టరామె. ఆదాల ప్రభాకరరెడ్డికి కనీసం మరి ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతు వుంది. జిల్లాలో తన పేరును వేరొక ఎమ్మెల్యే చేత చెప్పించుకోగలిగిన ఏకైక మంత్రిత్వ ఆశావహుడు ప్రభాకరరెడ్డి ఒక్కడే కావడం గమనార్హం.

పిట్ట పోరు పిల్లి తీర్చినట్లు, ఇద్దరు రెడ్ల మధ్య జరిగే పోటీ తనకు అనుకూలం కావచ్చునన్నది నెలవల సుబ్రహ్మణ్యం ఆశ. చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలు మూడింటిలో ఇప్పటివరకు ఒక్క ఎస్సీ వర్గానికి చెందిన వారికీ మంత్రివర్గంలో స్థానం లేదు. ఇతర జిల్లాలకు చెందిన గొల్లపల్లి సూర్యారావు, మారెప్పలకు ఈ విస్తరణలో వుద్వాసన తప్పదన్న ప్రచారం వుంది. అందువల్ల తనకు అవకాశం దొరకవచ్చునన్నది అంచనా. అయితే ఆయనకు కూడా ప్రక్కన తోడు నిలిచే ఎమ్మెల్యే ఎవరూ లేరు. ముఖ్యమంత్రిలో ఆ మోజు పుడితే ముచ్చట తీరుతుంది, లేకుంటే లేదు.

మంత్రివర్గ విస్తరణ అంటూ జరిగితే, గిరిగితే నెల్లూరీయులకు ఛాన్స్ దొరికే అవకాశాలకంటే, దొరకని పరిస్థితులే అధికంగా కన్పిస్తున్నాయి.

## బోగోలు

5వ పేజీ తరువాయి

ముమ్మరం చేశారు. నెల్లూరు రైల్వే స్టేషన్, టెలిఫోన్ ఎక్ఛేంజ్, కలెక్టరేట్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద పోలీసు నిఘా పెట్టారు. ఎన్‌కౌంటర్‌ను జిల్లాలోని ఏ ప్రజా సంఘం ఖండించక పోయినా రాపూరు అటవీ ప్రాంత జనశక్తి దళం కార్యదర్శి ఈశ్వర్ బూటకపు ఎన్‌కౌంటర్‌గా ఖండించడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

### జిల్లా ఎస్పీకి మెమో

జిల్లా ఎస్పీ సూర్యనారాయణ విధి నిర్వహణలో ఉత్సాహం ప్రదర్శించరు. ఎప్పుడూ తన బంగళాకే పరిమితమై వుంటారాయన. పోలీసు శాఖలో అత్యంత ముఖ్యమైన పోలీసు వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించి నిధులను జిల్లా నుంచి ఇంకా పంపనందుకు డిజిపి కార్యాలయం ఆయనకు మెమో జారీ చేసింది. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రజల నుంచి ఎస్ఐలు, పోలీసులు ఈ నిధి వసూలు చేసి జిల్లా పోలీసు కార్యాలయానికి పంపితే; ఎస్పీ, డిజిపి కార్యాలయానికి పంపాలి. ఎస్పీ ఈ నిధి వసూళ్ల విషయమై జిల్లాలోని పోలీస్‌స్టేషన్లతో సమీక్ష జరపక పోవడంతో ఎస్ఐలు గమ్మునుండి పోయారు. ఎస్పీకి మెమో జారీ చేసిన విషయం తెలియడంతో అక్కడా ఇక్కడా దండి పంపే ఏర్పాట్లలో వున్నారు.

### అందుబాటులో అశ్లీల సాహిత్యం, సినిమాలు

యువతను పెడత్రోవ పట్టించే అశ్లీల సాహిత్యం, సినిమాలు అందుబాటులో వుండడం ఆందోళన కల్గిస్తుంది. గతంలో అశ్లీల సాహిత్యాన్ని రహస్యంగా అమ్మేవారు. ప్రస్తుతం టీవిల్లో అశ్లీల పాటలు, ప్రకటనలు యథేచ్ఛగా ప్రసారం అవుతుండడంతో యువత వాటి వైపు ఆకర్షితులవుతున్నారు. వీటికితోడు వీడియో క్యాసెట్ల షాపుల్లో అశ్లీల చిత్రాల క్యాసెట్లు మామూలు సినిమా క్యాసెట్ల మాదిరి బాడుగకు ఇస్తున్నారు. ప్లేయర్‌ను బాడుగకు తెచ్చుకొని రూముల్లో యువత వీటిని కూర్చొని చూస్తున్నారు. ఇవి చాలదన్నట్లు నగరంలో అనిత, రాధ థియేటర్లలో మలయాళ, ఇంగ్లీషు చిత్రాలతో పాటు అశ్లీలం నిండిన కొన్ని ప్రత్యేక రీళ్లు ప్రదర్శిస్తూనే వున్నారు. తమిళం, ఇంగ్లీషు పుస్తకాల పేరిట వస్తున్న అశ్లీల సాహిత్యం, అసభ్య బొమ్మలు యువతను పక్కతోవ పట్టిస్తున్నాయి. ఇంటర్‌నెట్ బ్రౌజింగ్ సెంటర్లలో అశ్లీల చిత్రాలను చూసే సౌకర్యం వుండడంతో చదువుకొనే యువకులు ఎక్కువ మంది ఇక్కడ చేరుతున్నారు. గతంలో సినిమా థియేటర్లు, బుక్ షాపులు, వీడియో పార్లర్లు, ఇంటర్‌నెట్ కేఫ్‌లపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి వుండే వారు. ఈ మధ్య వారు పట్టించుకోవడం మానెయ్యడంతో అశ్లీలం విశృంఖలమైంది. దీని మూలంగా యువతీ, యువకుల భవిష్యత్తు బుగ్గి పాలవ్వడమే కాకుండా సమాజంపై దీని నీలి నీడలు ప్రసరించే అవకాశాలు ఎక్కువయ్యాయి.



జడ్పీ ఛైర్మన్‌గా కుర్చీలో కూర్చోబోతున్న గోవర్ధన్‌రెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే బ్రదర్స్ వివేకా, రామనారాయణరెడ్డిలు.

జమీన్‌రైతు
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పొగతోట, నెల్లూరు - 1.





# హార్దిక శుభాకాంక్షలు

స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగిన కృషీవలుడు

**శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి గారు**

నెల్లూరు జిల్లా పరిషత్ ఛేర్మన్‌గా
పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా వారికి
మా హృదయ పూర్వక శుభాకాంక్షలు.
వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు
అలంకరించాలని ఆకాంక్షిస్తూ...



**వల్లూరు గోపాలరెడ్డి - వల్లూరు విజయకుమార్‌రెడ్డి**
మరుపూరు గ్రామం, పొదలకూరు మండలం
నెల్లూరు జిల్లా.

# మీ అందరి చేయూతే నా పదవీ భాగ్యం





శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి
ఎమ్పీ, ఒంగోలు

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ
విద్యాశాఖామాత్యులు

శ్రీమతి పనబాక లక్ష్మి
కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి

శ్రీమతి గంగాభవాని
రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

శ్రీమతి మాగుంట పార్వతమ్మ
ఎమ్మెల్యే, కావలి





కాంగ్రెస్ కార్యకర్తగా నా పాతికేళ్ల ప్రస్థానం కొనసాగింపుకు
జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దశాబ్దకాలం
పని చేసే భాగ్యం కల్పించిన పార్టీ నాయకులు,
మహిళా కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రణమిల్లుతున్నాను.



**శ్రీమతి పందిళ్ళపల్లి అరుణమ్మ**
నెల్లూరు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు


Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.